క్లుప్తంగా

సన్మానం



రాయపర్తి : స్థానిక ఎస్సై ముత్యం రాజేంద ర్‌ను మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన నాయకులు శనివారం శాలువాతో సన్మానించారు. తొలుత ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో మహబూబాబాద్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు నాగపురి అశోక్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు పారుపెల్లి సుధాకర్‌రెడ్డి, అనిరెడ్డి యాకూబ్‌రెడ్డి, గ్రామ యువజన సంఘాల నాయకులు ఏనుగ వెంకటేశ్వర్లు, బొమ్మెరబోయిన మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్ ర్యాంకర్‌కు...



వర్ధన్నపేట : జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో గురుకులాల్లో రాష్ట్రస్థాయి రెండో, ఆల్ ఇండియా ఎస్సీ కేటగిరీలో 336 ర్యాంక్ సాధించిన మండలంలోని నల్లబెల్లికి చెందిన సింధూజతోపాటు ఆమె తల్లిదండ్రులు గోలి కవిత బాబులను స్థానిక జెడ్పీ హైస్కూల్ ఆవరణలో డీఆర్‌డీఏ–సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య, హెచ్‌ఎం రమేశ్ శనివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సెర్ప్ కోఆర్డినేటర్ కొమురయ్య మాట్లాడారు. విద్యార్థులు సింధూజను స్ఫూర్తిగా తీసుకుని రాణించాలని ఆకాంక్షించారు. హెచ్‌ఎం రమేశ్ మాట్లాడుతూ సింధుజా 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుందన్నారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ చెంగల్ల శ్రీలత, ఉపాధ్యాయులు కుమారస్వామి, శ్రీనివాస్, వెంకటేశ్, వీఓఏలు కొండేటి సుమన్, అనిత, వినోద్, వీఓ ప్రతినిధులు అంబాల మానస, తక్కళ్లపల్లి వనిత, తదితరులు పాల్గొన్నారు.

ఒకరి ఆత్మహత్య

నర్సంపేట రూరల్ : ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నర్సంపేట పట్టణంలోని నెహ్రూ నగర్‌లో శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. పట్టణంలోని నెహ్రూ నగర్‌కు చెందిన చింతపట్ల వెంకటేశ్వర్లు(52) హమాలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉరివేసుకోని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు సమాచారం అందించడంతో అక్కడకు చేరుకున్న పోలీసులు మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టానికి తరలించారు. వెంకటేశ్వర్లు ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులే కారణమని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ విషయమై ఎస్సై రవికుమార్‌ను వివరణ కోరగా ఆత్మహత్య వాస్తవమేనని, తమకు ఫిర్యాదు అందలేదని చెప్పారు. ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని తెలిపారు. వెంకటేశ్వర్లుకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

బహుమతుల అందజేత



రాయపర్తి : మండలంలోని కాట్రపల్లి ప్రభుత్వ స్కూల్‌లో ఏర్పాటు చేసిన వాలీబాల్ సమ్మర్ కోచింగ్ క్యాంపు ముగింపు సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులకు పీడీ సమ్మయ్య శనివారం బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కోచింగ్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

పరామర్శ



పర్వతగిరి : మండలంలోని జమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జున్న కన్నయ్యను ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరిగిన క్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పరామర్శించారు. చికిత్స విషయమై అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

బియ్యం అందజేత

రాయపర్తి : మండలంలోని కాట్రపల్లికి చెందిన ముప్పిడి యాదగిరి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగారెడ్డి ఆధ్వర్యంలో క్వింటా బియ్యం, నిత్యావసర సరుకులు సాయంగా అందజేశారు. తొలుత యాదగిరి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోశ్, నాయకులు గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, రాము, మండల శ్రీధర్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవానికి సన్నద్ధం

- అన్ని గ్రామాల్లో నర్సరీల నిర్వహణ
- 31.04 లక్షల మొక్కలు నాటేలా ప్రణాళిక

నెక్కొండ : వన మహోత్సవానికి (11వ హరిత హారం) అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. సీజన్‌కి ముందుగానే వర్షాలు పలకరించిన తరుణంలో ఈ నెలలోనే మొక్కలు నాటే దిశగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. గ్రామ పంచాయతీల్లోని నర్సరీల్లో మొక్కలను పెంచుతున్న విషయం తెలిసిందే. జిల్లావ్యాప్తంగా 31.04 లక్షల మొక్కలు నాటే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నారు.

ప్రణాళికలు సిద్ధం

లక్ష్యాల సాధనకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని నర్సరీల్లో పెంచుతున్న మొక్కల సంరక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. షెడ్‌నెట్స్ ఏర్పాటు చేయడంతోపాటు రోజుకు రెండు సార్లు నీరు అందిస్తున్నారు. నర్సరీలను డీఆర్‌డీఓ, అటవీ శాఖల అధికారులు సందర్శించి బాధ్యులకు సూచనలిస్తున్నారు. విద్యాసంస్థలు, వసతిగృహాలు, రోడ్లకు ఇరువైపులా, ప్రభుత్వ కార్యాలయాలు, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటేందుకు ఏర్పాటు చేస్తున్నారు.



నెక్కొండ నర్సరీలో పెంచిన మొక్కలు

నర్సరీల్లో పెంపకం ఇలా..

జిల్లాలోని 323 పంచాయతీల్లో ఉపాధి హామీ పథకంలో మొక్కల పెంపకం చేపడుతున్నారు. పంచాయతీకి ఒకటి ఏర్పాటు చేశారు. ఫారెస్ట్, జీడబ్ల్యూఎంసీ, మున్సిపాలిటీల్లో కలిసి మరో 337 నర్సరీలల్లో మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. ఒక్కో నర్సరీలో సుమారు 10 వేల మొక్కలు పెంచే ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం నర్సరీకి సుమారు రూ.1.40 లక్షలు ఖర్చు చేయనున్నారు. నర్సరీల నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతను జీపీలకు అప్పగించారు.

ప్రతి మొక్కనూ సంరక్షిస్తాం



వనమహోత్సవంలో మొక్కలు నాటేందుకు ప్రణాళికలు రూపొందించాం. ప్రతీ మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నాం. వన మహోత్సవం నాటికి నర్సరీల్లోని అన్ని మొక్కలను అందుబాటులో ఉంచుతాం.

– కౌసల్యాదేవి, డీఆర్‌డీఓ, వరంగల్

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



నర్సంపేట : లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న టీపీసీసీ సభ్యుడు రామానంద్

- టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్

నర్సంపేట : అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ తెలిపారు. పట్టణంలోని 21వ వార్డులో లబ్ధిదారులకు శనివారం ఆయన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, 21వ వార్డు కమిటీ ఇన్‌చార్జ్ కొంకీస అరుణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు సందీప్, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండల కేంద్రంలో లబ్ధిదారులకు ఎంపీడీఓ అరుంధతి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసి మాట్లాడారు. లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, నాయకులు హింగోలి రాజేశ్వర్‌రావు, బూరుగు రవీందర్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీ మేరకు సంక్షేమ పథకాలు



నెక్కొండ : శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే



సంగెం : శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నెక్కొండ: ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తోందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. మండలంలోని రెడ్లవాడ, పిట్టకాలుబోడు తండా పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు శనివారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. పేదోడి ఇంటి కల నేరవేర్చుతున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు రావుల హరీశ్‌రెడ్డి, శ్రీనివాస్, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రభుత్వంతోనే..

సంగెం/గీసుకొండ : పేదల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంతోనే సాకారం అవుతోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. సంగెం, గీసుకొండ మండలాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ఆయన ముగ్గు పోసి భూమి పూజ నిర్వహించి మాట్లాడారు. నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీఓ రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాదవరెడ్డి, నాయకులు రమేష్, నాగరాజు, నర్సింహనాయక్, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లు సకాలంలో నిర్మించుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య కోరారు. మండలంలోని దమ్మన్నపేటలో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యంతో కలిసి శనివారం ఆయన ముగ్గు పోసి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పోశాల వెంకన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాగిడి శశిధర్‌రెడ్డి, బక్కతట్ల లింగరాజు, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్యం

- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్

నర్సంపేట రూరల్ : రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రేసు శ్రీనివాస్ తెలిపారు. నర్సంపేట మండలంలోని నాగుర్లపల్లిలో ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలన విజయాలపై శనివారం నిర్వహించిన సమావేశానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధాని మోదీ దేశాభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్నారని చెప్పారు. పేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. అనంతరం శ్రీనివాస్‌ను నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అంబేడ్కర్, ప్రోగ్రాం కన్వీనర్ బూసాని సుదర్శన్, కోకన్వీనర్ పురాని రమేశ్, పార్లమెంట్ కోకన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, నాయకులు భట్టు మదన్, బోయిని సుధాకర్, వంగ రవీందర్, కుంభం కోమల్‌రెడ్డి, గాదగోని అనిల్, పొగడాల రాజు, బానోత్ హర్షవర్ధన్, కొత్ర శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

వీఓఏపై సభ్యుల ఆగ్రహం

- సంఘం నిర్వహణ రికార్డులు అప్పగించాలని డిమాండ్

నల్లబెల్లి: అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సభ్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ వీఓఏ మహిపాల్‌పై మహిళా సంఘం సభ్యులు శనివారం ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు చేశారు. మండల పరిధిలోని గొల్లపల్లి పూజ గ్రామైఖ్య సంఘం మహాసభ సమావేశం సంఘం భవనం ఆవరణలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో మదర్ థెరిస్సా, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఊటుకూరి భాగ్యలక్ష్మి, కార్యదర్శి కనుకం అనూష హాజరు కాగా వీఓఏ గ్రామైఖ్య సంఘం ప్రగతి నివేదిక చదివి వినిపించేందుకు ప్రయత్నిస్తుండగా సభ్యులు అడ్డుకున్నారు. మహిళ సంఘాలకు సంబంధించిన నిర్వహణ రికార్డులు సంఘాలకు అప్పగించాలని నిలదీశారు. సభ్యులు చెల్లించిన బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, వీఓ అప్పుల చెల్లింపుల వివరాలు తెలియజేయాలని పట్టుపట్టారు. సంఘం సభ్యులందరికీ తెలియకుండా పోర్జరీ సంతకాలతో బ్యాంక్ లింకేజీ రుణాలు తీసుకొని సంఘంలో తనకు అనుకూలమైన సభ్యులకు ఎలా అప్పులు ఇచ్చారని మండిపడ్డారు.



మహిపాల్‌ను నిలదీస్తున్న సభ్యులు

ఖాతాలు హోల్డ్‌లో పెట్టిన అధికారులు

సభ్యులు చెల్లించిన అప్పులను మహిపాల్ బ్యాంకులో జమ చేయకపోవడంతో డిఫాల్ట్ ఖాతాలుగా భావించి బ్యాంక్ అధికారులు తమ వ్యక్తిగత ఖాతాల లావాదేవీలను హోల్డ్‌లో పెట్టారని ఆరోపించారు. మహిపాల్ అక్రమాలకు పాల్పడుతూ సభ్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని రోదిస్తూ సభ దృష్టికి తీసుకవచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా వీఓఏ మహిపాల్ సంఘాల నిర్వహణ రికార్డులను తన వద్దనే ఉంచుకొని అక్రమాలకు పాల్పడుతున్నారని సభ్యులు మండిపడ్డారు. ఎవ్వరైన ప్రశ్నిస్తే బెదిరిస్తూ బయభ్రంతులకు గురిచేస్తున్నారని వాపోయారు. డీఆర్‌డీఏ అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ స్కూళ్లలోనే ఉత్తమ బోధన



బడిబాటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

సంగెం : ప్రభుత్వ స్కూళ్లలోనే ఉత్తమ బోధన అందుతోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఆశాలపల్లిలో కాపుల కనపర్తి జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు శనివారం నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ స్కూళ్లలో నైతిక విలువలతో కూడిన విద్యాబోధన లభిస్తోందని చెప్పారు. అత్యున్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు బోధిస్తున్నట్టు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు పంపించి ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత యూనిఫాం, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, తదితర సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ స్కూళ్లను కాపాడుకోవాలని చెప్పారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్, ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ : జాన్‌పాక ఈద్గాలో ప్రార్థన చేస్తున్న ముస్లింలు



రాయపర్తి : ఈద్గా వద్ద బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు



ఘనంగా బక్రీద్



నల్లబెల్లి : ప్రత్యేక ప్రార్థన చేస్తున్న మత గురువు

జిల్లావ్యాప్తంగా బక్రీద్ పండుగను ముస్లింలు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈద్గాల్లో భక్తిశ్రద్ధలతో నమాజ్ చేశారు. మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రసంగించారు. పండుగ ప్రాశస్త్యాన్ని వివరించారు. పండుగ త్యాగానికి చిహ్నమని, పేదలకు సాయం చేస్తూ జీవితాన్ని ఖురాన్ బోధనలకు అనుగుణంగా గడపాలని కోరారు. ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సంగెం : చింతలపల్లి ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



నర్సంపేట : మసీదులో నమాజ్ చేస్తున్న ముస్లింలు



దుగ్గొండి : మండల కేంద్రంలోని మసీదులో ప్రార్థన చేస్తున్న ముస్లింలు

జీవాలకు టీకా వేయించాలి



మాట్లాడుతున్న రాజన్న

మామునూరు : మూగజీవాలకు చిలుక వ్యాధులు సోకే ప్రమాదం ఉన్న క్రమంలో ముందస్తుగా టీకాలు వేయించాలని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆర్డినేటర్, వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రాజన్న సూచించారు. ఈమేరకు శనివారం తిమ్మాపురం, ఆల్లీపురం, బొల్లికుంట తదితర గ్రామాల్లో మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.

రేపటి నుంచి శిక్షణ తరగతులు

నర్సంపేట : రేపటి (ఈనెల 9) నుంచి రెండ్రోజుల పాటు హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహిస్తామని ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు తెలిపారు. శిక్షణ తరగతుల కరపత్రాలను పట్టణంలో శనివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చాక బీజేపీ నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇటీవల ఎన్‌టీపీ వంటి కేంద్రీకృత విధానాలకు ఆమోదం పలికిందన్నారు. బీజేపీ మనువాద, మత ఛాందసవాదాన్ని వ్యతిరేకిస్తూ శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడుతున్నట్లు తెలిపారు. ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లుకు వ్యతిరేకంగా, కామన్ స్కూల్ విద్యా విధానంపై పోరాటాలు నిర్మించినట్టు చెప్పారు. శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సాయిరాం, నాయకులు సాగర్, అజయ్, చిన్ను, సింధు, శ్రీహారిక పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో సత్తా చాటాలి



వర్ధన్నపేట : మాట్లాడుతున్న సీతారాంనాయక్



సంగెం : మాట్లాడుతున్న చంద్రమౌళి

- మాజీ ఎంపీ సీతారాంనాయక్

వర్ధన్నపేట : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ శ్రేణులకు సూచించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన నూతన కమిటీల పరిచయ సమావేశానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల అమలులో పేదలను విస్మరించి అనర్హులకు అవకాశం కల్పించడాన్ని ప్రశ్నించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోపాటు చేపడుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కొండేటి అనిల్, ఆకోజు సాంబయ్య, మండల కార్యాలయ కన్వీనర్ రాయపురపు కుమారస్వామి, సీనియర్ నాయకుడు తాళ్లపెల్లి కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యం, నాయకులు రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండల కేంద్రంలోని గంగపుత్ర కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు దామెరుప్పల చంద్రమౌళి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తోందని తెలిపారు. పేదల సంక్షేమానికి, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను ప్రచారం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి, నాయకులు సమ్మిరెడ్డి, శ్యామ్, పవన్, నర్సయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం

వర్ధన్నపేట : బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మీనర్సింహ ఆస్పత్రి సహకారంతో మండలంలోని కడారిగూడెంలో మహిళలకు శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి డాక్టర్ అశ్రిత వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం డాక్టర్ అశ్రిత మాట్లాడారు. మహిళలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. అత్యవసర వైద్య సేవలు అవసరమైతే ఆస్పత్రిని సందర్శించాలని సూచించారు. కార్యక్రమంలో ఆస్పత్రి పీఆర్‌ఓ సుభాష్, బాల వికాస ప్రతినిధులు రాణి, అనురాధ, చందన, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ అశ్రిత

'రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి'

నర్సంపేట : నిజామాబాద్‌లో ఈనెల 21, 22 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్ర తొమ్మిదో మహాసభలను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) రాష్ట్ర నాయకుడు కొత్తపల్లి రవి కోరారు. పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుదీర్ఘ పోరాటాల ఫలితంగా కార్మికులు సాధించుకున్న చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేలా సవరించి లేబర్ కోడ్‌లను అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. ఫలితంగా కార్మికులకు బానిసలుగా మారే ప్రమాదం తలెత్తిందని చెప్పారు. నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరుగుతుండడంతో అసంఘటిత కార్మికుల కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్డూరి రాజు, జిల్లా నాయకులు భానోతు జవహర్‌లాల్, నర్సింహారావు, మనోహర్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.